## కేంద్రం లోన్స్ ఇమ్మంటే

# మీరు చేసేది ఇదా?

### అధికారుల నిర్లక్ష్యంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫైర్





- పీఎం విశ్వ కర్మ, ఎడ్యుకేషన్, ముద్ర లోన్స్ తగ్గడంపై అసహనం
- టాయిలెట్స్ మెయింటెనెన్స్ లేకపోవడంపై మండిపాటు
- బేగంపేట హరిత ప్లాజాలో దిశ మీటింగ్

**హైదరాబాద్ సిటీ, వెలుగు:** 'గతేడాది రూ.1,203 కోట్ల పీఎం ఎడ్యుకేషన్ లోన్స్ ఇవ్వాలని టార్గెట్ పెట్టుకుంటే రూ. 131 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఇదొక్కటే కాదు పీఎం విశ్వకర్మ, ముద్ర లోన్స్ విషయంలోనూ ఇలాగే జరుగుతోంది' అంటూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి హైదరాబాద్ జిల్లా అధికారులపై మండిపడ్డారు. బేగంపేటలోని టూరిజం ప్లాజాలో శుక్రవారం డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. దిశ కమిటీ చైర్మన్ హోదాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. మీటింగ్ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. స్వచ్ఛ భారత్ మిషన్, లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ముద్ర లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్, ఎంఎస్ఎంఈలపై సమీక్షించారు. సిటీలో రైల్వేస్, ఎలక్ట్రిసిటీ, నేషనల్ హైవేస్, హెల్త్, ఎడ్యుకేషన్, పోస్టల్, బ్రిడ్జిల నిర్మాణంతో పాటు 24 డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన విషయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**18 వేల అప్లికేషన్లకు 620 మందికి ఇస్తరా?**

ఎడ్యుకేషనల్ హబ్ గా ఉన్న హైదరాబాద్ లో స్టూడెంట్స్ లోన్ల కోసం అప్లై చేసుకుంటున్నా ఏదో కారణం చెప్తూ రిజెక్ట్ చేస్తున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. విశ్వకర్మ పథకానికి 18వేల అప్లికేషన్లు వస్తే కేవలం 620 మందికి మాత్రమే ఇవ్వడం సిగ్గుచేటన్నారు. 45 రోజుల్లో పూర్తిగా ఈ కార్యక్రమాన్ని గ్రౌండింగ్ చేయకపోతే అధికారులపై యాక్షన్ తప్పదని హెచ్చరించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, సబ్సిడీ లోన్ల విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు ఏమిటని అధికారులను ప్రశ్నించారు. వచ్చే సమావేశంలో ఆయా విషయాలపై పూర్తి ప్రాజెక్టు రిపోర్ట్‌అందజేయాలని ఆదేశించారు. ముద్ర లోన్స్ విషయంలో అధికారులు టార్గెట్ రీచ్ కావట్లేదన్నారు. ఏ బ్యాంకు ఎన్ని ముద్ర రుణాలు అందజేసిందనే రిపోర్టును ఇవ్వాలన్నారు. హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డీసీసీ మీటింగ్ కు కూడా బ్యాంకుల ఉన్నతాధికారులు హాజరుకారని, కిందిస్థాయి ఉద్యోగులను పంపుతున్నారని బ్యాంకు ఆఫీసర్లపై మండిపడ్డారు.

**టాయిలెట్స్ విషయంలోనూ అంతేనా..**

స్వచ్ఛ భారత్ లో భాగంగా టాయిలెట్ మెయింటనెన్స్ పై బల్దియా దృష్టిపెట్టకపోవడంపై కిషన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. టాయిలెట్స్ లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దారుణమన్నారు. సిటీలో 2,251 టాయిలెట్స్ ఉన్నాయని, వాటి క్లీనింగ్, మెయింటనెన్స్ ను పట్టించుకోవాలన్నారు. స్ట్రీట్ లైట్స్ వెలిగే పరిస్థితి లేదని, తాను బస్తీలకు వెళ్లినప్పుడు స్ట్రీట్ లైట్స్ వెలగట్లేదని ప్రజలు చెప్పారన్నారు. కమ్యూనిటీ హాల్స్‌లభించకపోవడంతో 14 ప్రాంతాల్లో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయలేకపోయామని హైదరాబాద్ వైద్యాధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. ఆయుష్మాన్ భారత్ అర్హుల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

**బిల్లు కట్టకపోతే డెడ్‌బాడీలు ఇవ్వరా?**

ప్రైవేటు హాస్పిటల్స్ లో బిల్లుల చెల్లించలేదనే కారణంతో డెడ్‌బాడీలను కుటుంబాలకు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న ఘటనలపై కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ స్ఫూర్తితో ఐఏఎస్ ఆఫీసర్లందరూ టీబీ పేషెంట్లను అడాప్ట్ చేసుకోవాలని సూచించారు. అడాప్ట్ చేసుకున్న టీబీ రోగుల వివరాలు ఎవరికీ చెప్పొద్దన్నారు.

**హైటెక్ సిటీ ఒక్కటే లేదు కదా!**

మైనార్టీలకు కేంద్రం రెసిడెన్షియల్ స్కూల్స్,హాస్టళ్లు మంజూరు చేస్తే హైదరాబాద్‌లో బిల్డింగులు కూడా పూర్తి చేయలేదన్నారు. మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌పై మండిపడ్డారు. శాంక్షన్ అయిన నిధులను ఉపయోగించుకోలేకపోతున్నారన్నారు. అంగన్ వాడీ స్కూల్స్, బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల నిర్మాణానికి భూమి కొరత ఉందన్నారు. దిశా కమిటీ మీటింగులో అనేక విషయాలపై చర్చించామని, ప్రతి మూడు నెలలకోసారి పథకాల అమలు, కార్యక్రమాలపై అధికారులంతా రివ్యూ చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో 80 శాతం రెవెన్యూ హైదరాబాద్ నుంచే వస్తున్నదని, అయినా, బల్దియా మెట్రో వాటర్ వర్క్స్ డిపార్ట్ మెంట్లకు నిధుల కొరత వేధిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైటెక్‌సిటీని మాత్రమే కాదని, ఇతర ప్రాంతాలపై కూడా దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ డిపార్ట్ మెంట్ మూతబడే పరిస్థితిలో ఉందన్నారు. చర్చించిన ప్రతి విషయాన్ని నోట్ చేసుకొని పరిష్కరించాలని కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. ఎంపీ ఈటల రాజేందర్, వివిధ శాఖల అధికారులు, దిశ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్‌లో సీఎం బర్త్ డే వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



తార్నాకలో కేక్ కట్ చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి

# ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి బర్త్‌డే

**సిటీ నెట్‌వర్క్, వెలుగు:** గ్రేటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తార్నాకలోని తన ఆఫీసులో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రేవంత్‌పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మూసీ బ్యూటిఫికేషన్‌చారిత్రక నిర్ణయమన్నారు. టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ లాల్, ప్రవీణ్ సనత్ నగర్ కాంగ్రెస్ ఆఫీసులో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో సీఎం బర్త్‌డే నిర్వహించారు. అమీర్‌పేట జీహెచ్‌ఎంసీ గ్రౌండ్‌లో చిన్నారులకు ఆటలు, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఫొటోలతో పజిల్స్‌పోటీలు నిర్వహించారు. బాచుపల్లి కాంగ్రెస్ ఆఫీసులో సీఎం బర్త్‌డే నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు. పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, మెట్రో రైల్‌ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, మెదక్ ఎంపీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి బర్త్‌డే విషెస్ తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు వేర్వేరు చోట్ల సీఎం బర్త్‌డే నిర్వహించారు. ఫుట్‌పాత్‌లపై ఉంటున్నవారికి దుప్పట్లు పంపిణీ, హాస్పిటళ్లలోని పేషెంట్లకు బ్రెడ్ , పండ్లు పంపిణీ చేశారు.ఓయూ జేఏసీ చైర్మన్ ఓరుగంటి కృష్ణ తన రక్తంతో రేవంత్ ఫొటోను గీయించి అభిమానాన్ని చాటుకున్నాడు.



అమీర్‌పేటలో పజిల్స్ పోటీలో చిన్నారులు



సీఎం రేవంత్‌రెడ్డికి విషెస్ చెబుతున్న నీలం మధు

# వచ్చే నెలలో మళ్లీ వస్తా.. డెలివరీలు పెరగాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశం
- షాద్‌నగర్ ఆస్పత్రిలో వార్డులు క్లీన్‌గా లేకపోవడంపై అసంతృప్తి

**షాద్ నగర్, వెలుగు:** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శుక్రవారం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డుల్లో తిరిగి పేషెంట్లు, అటెండెంట్లతో మాట్లాడారు. అక్కడి సదుపాయాలు, అందుతున్న సేవలపై ఆరా తీశారు. హాస్పిటల్ ఆవరణ, పార్కింగ్, వార్డులు అపరిశుభ్రంగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వారానికోసారి హాస్పిటల్ ను విజిట్ చేయాలని ఆర్డీఓ సరితను ఆదేశించారు. ముగ్గురు గైనకాలజిస్టులు ఉన్నప్పటికీ డెలివరీలు ఎందుకు పెరగడం లేదని డాక్టర్లను ప్రశ్నించారు. నెలకు 300 డెలివరీలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొందరు ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇక్కడికి వచ్చే పేషెంట్లను ప్రైవేట్ ఆస్పత్రులకు తరలిస్తున్నట్లు రుజువైతే ఉద్యోగాలు వదులుకోవాల్సిందేనని హెచ్చరించారు. వచ్చే నెలలో మరోసారి వస్తానని, డాక్టర్లు, సిబ్బంది తీరులో మార్పు రావాలని సూచించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉన్నట్లు కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు.



చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client is intending to purchase the below mentioned schedule of property from its owner Sri Pothula Raghavender S/o. Pothula Narasimha, aged about 34 years, Occupation: Business, residing at House No. 3-14, Dabilguda Village, Maheshwaram, Ranga Reddy, Telangana-509325. If anybody is having any objection, claim, interest, dispute for the above intended sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof substantiating his/her/their objections/claims/details of dispute/s within Seven (7) days from the date of this publication, failing which, my client will proceed to complete the sale transaction with the above owner as if there are no third party claims/objections/disputes in respect of the Schedule Property and thereafter no claims/objections/disputes will be entertained. Schedule of the Property All that the agricultural land in Sy.No.34/e/ /1, an extent of Ac.0.20 Gts situated at Dabilguda Village, Maheshwaram Mandal, Ranga Reddy District, Telangana

M/s. D.Nitin, Yadu Krishna Sainath
Y. Satyartha
Advocates
O/o. # Sri Aditya Athena, Block C, Flat No 904
O.U. Colony, Beside Western Plaza
Shaikpet Darga, Hussain Shahwal (V)
Golconda, K.V. RangaReddy, Telangana-500008
Ph: 9966668055 / 8121399999

## వేణుస్వామికి మహిళా కమిషన్ నోటీసులు

- 14న విచారణకు రావాలని వెల్లడి

**సికింద్రాబాద్, వెలుగు:** జ్యోతిష్యుడు వేణుస్వామికి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ శుక్రవారం మరోసారి నోటీసులు జారీ చేసింది.ఈ నెల 14న విచారణకు రావాలని ఆయనను ఆదేశించింది. నటుడు నాగచైతన్య, శోభిత పెండ్లి చేసుకుంటే 2027లోనే విడిపోతారని పేర్కొంటూ వేణుస్వామి ఓ వీడియో రిలీజ్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన వ్యాఖ్యలపై మహిళా కమిషన్ కు తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిల్మ్ డిజిటల్ మీడియా అసోసియేషన్ ఫిర్యాదు చేశాయి. దాంతో ఆగస్టులో వేణుస్వామికి మహిళా కమిషన్ మొదటిసారి నోటీసులు పంపింది. దాంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్ ను కోర్టు డిస్మిస్ చేసింది. దీంతో వేణుస్వామికి మహిళా కమిషన్ మరోసారి నోటీసులు జారీ చేసింది. 14న తమ ముందు విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసింది.

## ఇంటర్నేషనల్ సైబర్ నేరగాడు అరెస్ట్

**హైదరాబాద్, వెలుగు:** విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తానంటూ అమాయకులను కంబోడియాకు తరలిస్తున్న ఇంటర్నేషనల్ సైబర్ క్రిమినల్‌ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎస్‌బీ) పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సదాకత్ ఖాన్‌ను ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఎయిర్ పోర్టులో ఈనెల 2న అదుపులోకి తీసుకున్నారు.హైదరాబాద్‌కు తరలించి విచారించారు. అనంతరం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్‌కు తరలించారు. వివరాలను టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్ శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. విదేశాల్లో ఉద్యోగాల పేరిట అమాయకులను కాంబోడియాకు తరలించి అక్కడ సైబర్ నేరాలు చేయిస్తున్న ముఠాలపై కేసులు నమోదయ్యాయి. దీనిపై టీజీసీఎస్‌బీ హెడ్‌క్వార్టర్స్ అధికారులు దర్యాప్తు చేపట్టి జగిత్యాలకు చెందిన కె. సాయి ప్రసాద్, పుణెకి చెందిన మహ్మద్ అబిద్ హుస్సేన్ అన్సారీ, బీహార్‌కు చెందిన మహ్మద్ షాదాబ్ ఆలంను అరెస్టు చేశారు. ఆలం ఇచ్చిన సమాచారంతో పాటు సదాకత్ ఖాన్ కదలికలపై నిఘా పెట్టారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ దేవేందర్‌సింగ్, డీఎస్పీ కేవీఎం ప్రసాద్ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్ ఏర్పాటు చేశారు. మాల్దీవుల నుంచి తిరిగి వస్తుండగా ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో సదాకత్ ఖాన్‌ను అరెస్ట్ చేశారు.

## కోటి దీపోత్సవానికి 76 స్పెషల్ బస్సులు

**హైదరాబాద్‌సిటీ, వెలుగు:** కార్తీక మాసం సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్న కోటి దీపోత్సవానికి ఆర్టీసీ స్పెషల్ బస్సులను ఏర్పాటు చేసింది. ఈ నెల 9 నుంచి 25వ తేదీ వరకు సిటీలోని వివిధ ప్రాంతాల నుంచి స్పెషల్ బస్సులు అందుబాటులో ఉంటాయని చెప్పింది. ఉప్పల్, కంటోన్మెంట్, హయత్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, హకీంపేట, కూకట్‌పల్లి, మెహిదీపట్నం, కుషాయిగూడ, జీడిమెట్ల, మేడ్చల్, మిధాని, ఇబ్రహీంపట్నం, సెంట్రల్ యూనివర్సిటీ, రాజేంద్రనగర్ , కాచిగూడ, బోడుప్పల్‌డిపోల నుంచి ప్రతిరోజు సాయంత్రం 4 నుంచి రాత్రి 11.30 గంటల వరకు 76 బస్సులు నడుస్తాయని స్పష్టం చేసింది.

**IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT COURTS AT: L.B.NAGAR**
**O.S. No. 807 of 2023**

Between:
NAGIREDDY SENA REDDY AND OTHERS ...Plaintiffs
AND
M/S. ARCA DIAGNOSTIC AND OTHERS ...Defendants

To
(D5) SRINIVASA RAO LAGUMAVARAPU S/o I.Satyanarayana, R/o: 4-41/A, Vikasnagar, Dilsukhnagar, Hyderabad,Telangana

Take notice that the above-named Plaintiffs filed the above suit for passing the judgment and decree in their favour directing you and four others to vacate the suit schedule property and deliver the vacant physical possession of the suit schedule property to the plaintiffs and to direct the defendants to pay Rs. 2,65,16,605.29 ps., payable as on 31.8.2023 along with interest at the rate of 24% per annum from the date of filing of the suit till realization. The suit in OS No.807/2023 stands posted on 12.11.2024 for hearing and disposal. Failing which the matter shall be hand and disposed in your absence.

//BY ORDER OF THE COURT//
M.VENKATESWER RAO
Advocate
Office: 16-11-16/86, 1st Floor
Sripuram Colony, Malakpet, Hyderabad
Cell No.9394552685

## వాటర్ బోర్డు వెబ్‌సైట్‌లో టెక్నికల్ ఇష్యూ

**హైదరాబాద్‌సిటీ, వెలుగు:** టెక్నికల్ ప్రాబ్లమ్ తలెత్తడంతో మెట్రో వాటర్‌బోర్డు అధికారిక వెబ్‌సైట్ శుక్రవారం మొరాయించింది. హ్యాక్ అయ్యిందనే అనుమానంతో అధికారులు కొంతసేపు ఆందోళనకు గురయ్యారు. గంటల పాటు రోజువారీ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఇంజనీరింగ్ నిపుణులు పరిశీలించి హ్యాక్ కాలేదని తెలిపారు. సైట్ రీడైరెక్ట్ అవుతున్నట్టు గుర్తించారు. బోర్డు ఐటీ టీమ్‌తోపాటు, తెలంగాణ ఐటీ శాఖ నిపుణులు వెబ్‌సైట్‌రిసాల్వ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్టు వాటర్‌బోర్డు ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ మయాంక్ మిట్టల్ వెల్లడించారు. వెబ్‌సైట్‌లోని డేటా సురక్షితంగా ఉందన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేపై బీజేపీ, బీఆర్ఎస్ వైఖరేంటి?

- జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రశ్న

**బషీర్ బాగ్, వెలుగు:** బీసీ కులగణనపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వైఖరేంటని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాజుల మాట్లాడారు. ప్రతి చిన్న అంశంపై ట్విట్టర్ లో స్పందించే కేటీఆర్ కులగణనపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కులగణన అనేది కోట్లాది మంది బీసీల ఆకాంక్ష అని తెలిపారు. కులగణనతో సంక్షేమ పథకాలకు సంబంధం లేదని సీఎం చెప్పినప్పటికీ ప్రజల్లో అపోహ పెంచేలా బీజేపీ, బీఆర్ఎస్ నాయ కులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర బీజేపీ నాయకులకు బీసీలపై ప్రేమ ఉం టే, జాతీయ స్థాయిలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా కుల గణన ప్రక్రియ ఆగదని, ఈ లెక్కల ఆధారంగానే బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు నిర్ణయిస్తారని జాజుల స్పష్టం చేశారు.

**IN THE COURT OF THE HON'BLE JUDICIAL MAGISTRATE OF FIRST CLASS - SPL. (MOBILE) PCR ACT, RANGAREDDY-CUM- IV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS-CUM-IVAJCJ RANGA REDDY DISTRICT :: AT :: L.B. NAGAR**
**O.S. NO. 411 OF 2024**

BETWEEN:
Smt. Gazala Shaheen and Others ...Plaintiffs
AND
The Tahsildar, Balapur Mandal, and others ...Defendants
TO,
All concerned

NOTICE

Whereas the above named Plaintiffs have filed the above suit against you (All Concerned) SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFFS AS THE LEGAL HEIRS OF DECEASED MOHAMMED ABDUL MAJEEDPLAINT PRESENTED UNDER SECTION 26 R/W ORDER 7 RULE 1 & 2 OF C.P.C., vide O.S.No. 477 /2024 on the file of Hon'ble IN THE COURT OF THE HON'BLE JUDICIAL MAGISTRATE OF FIRST CLASS - SPL. (MOBILE) PCR ACT, RANGAREDDY-CUM- IV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS-CUM-IVAJCJ RANGA REDDY DISTRICT AT L.B. NAGAR, which stands posted on 26th day of November 2024 for your appearance and you are required to appear before the above said Hon'ble Court on the above said date at 10.30 A.M. either in person or through an Advocate duly instructed, failing which the matter will be decided in your absence.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/- G. HARINATH, ADVOCATE
H.No: 17-1-380/47/A,
DAMODHARAM SANJEEVAIAH NAGAR
SANTOSH NAGAR, HYDERABAD-500059
CELL: 9700970106, 9676869001

**IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT: KUKATPALLY, MEDCHAL-MALKAJGIRI DISTRICT, TG.**
**O.S. No. 414 of 2024**

Between:
Smt. Arram Divya Sree & others ...Plaintiffs
AND
1. The Tahasildar, Mandal Revenue Office, Kukatpally Mandal, Medchal Malkajgiri District, TG
2. The All Concerned ...Defendants

To
The All Concerned

The General Public are hereby informed that the plaintiffs have filed the above suit i.e., OS No. 414 of 2024 against the defendants for declaration that the plaintiffs are the legal heirs of their parents namely Late Sri Arram Uday Kumar & Smt Arram Sandhya Rani and the above matter is posted to 09-12-2024 for appearance and counter by any person interested in the subject matter. If anybody having objections to the same, failed to appear either in person or through their counsel at 10.30 A.M on 09-12-2024 before the Hon'ble IV Addl.Junior Civil Judge, at: Kukatpally, Medchal-Malkajgiri District T.S. the Hon'ble Court will pass ex parte orders.

(BY ORDER OF THE COURT)
M/s. BETHI VENKATESHWARLU
T. Madhuri & B.Shivaprasad
Advocates
H.No.3-2-274/1, Motimarket
Nimboliadda, Hyderabad-27
e-mail: bethiadv@gmail.com
Cell No.: 9440025424
At :Hyderabad Counsel for the Plaintiffs

## అదనంగా రూ.80 టోల్ ట్యాక్స్..

# రూ.35 వేలు ఫైన్



**హైదరాబాద్ సిటీ, వెలుగు:** నిర్ణయించిన చార్జ్ కంటే అదనంగా రూ.80 టోల్ ట్యాక్స్ వసూలు చేసిన టోల్ ఆపరేటర్ గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌వే, హెచ్‌ఎండీఏ సంస్థలకు హైదరాబాద్ జిల్లా కన్జ్యూమర్ కమిషన్‌రూ.35వేలు ఫైన్ విధించింది. రామాంతపూర్‌కు చెందిన గుమ్మి రాజ్ కుమార్ గతేడాది నవంబర్ 11న రాత్రి కారులో ఘట్‌కేసర్ వద్ద ఓఆర్‌ఆర్‌ఎక్కాడు. కీసర వద్ద ఎగ్జిట్ అయ్యాడు. టోల్ ట్యాక్స్ కింద రూ.20 కట్ అయింది. రాజ్‌కుమార్ 5 గంటల లోపే తిరుగు ప్రయాణయ్యాడు. రిటర్న్‌లో మాత్రం టోల్‌ట్యాక్స్‌కింద రూ.90 కట్ అయింది. అయితే 5 గంటల లోపు తిరిగి ఓఆర్‌ఆర్‌ఎక్కితే కేవలం రూ.10 చెల్లిస్తే చాలు. కానీ రూ.80 అదనంగా వసూలు చేశారు. ఇదేమిటని ఓఆర్‌ఆర్ టోల్ ఫ్రీ నంబర్14449కు కాల్ చేస్తే పనిచేయలేదు. ఫాస్ట్ ట్యాగ్ తో టై అప్ అయిన ఐడీఎఫ్‌సీ బ్యాంక్ కు మొబైల్ యాప్ ద్వారా కంప్లైంట్ చేస్తే రెస్పాన్స్ రాలేదు. విసిగిపోయిన రాజ్ కుమార్ హైదరాబాద్ జిల్లా కన్జ్యూమర్ కమిషన్‌ను ఆశ్రయించాడు. తాజాగా టోల్ ఆపరేటర్ గోల్కొండ ఎక్స్ ప్రెస్ వే, హెచ్‌ఎండీఏ సంస్థలకు సంయుక్తంగా రూ.30 వేలు జరిమానా విధించింది. అలాగే కోర్టు ఖర్చుల కింద ఫిర్యాదుదారుడికి 45 రోజుల్లో రూ.5 వేలు ఇవ్వాలని ఆదేశించింది.

POST OFFER ADVERTISEMENT TO THE EQUITY SHAREHOLDERS UNDER REGULATION 18 (12) IN TERMS OF SEBI (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011 AS AMENDED OF

**SHALIMAR AGENCIES LIMITED**

Registered Office: Plot. No 19, Sanali Spazio, Software Unit Layout, Cyber Tower Area, Madhapur, Rangareddy, Hyderabad, Telangana, 500081
Corporate Identification Number (CIN): L51226TG1981PLC114084, Tel: +91-99019 98947; Email: shalimaragenciesltd@gmail.com;
Website: www.shalimaragencieslimited.com

**Open Offer for acquisition of 11,33,262*(Eleven Lakhs Thirty Three Thousand Two Hundred and Sixty-two Only) fully paid up equity shares of Rs. 10/- each from equity shareholders of Shalimar Agencies Limited (hereinafter referred to as "Target Company" or "SAGL") representing 100% of the existing Public Shareholding as on the date of Public announcement, being the eligible shareholders of the target company for cash at a price of ₹15/- per equity share by the "Acquirers" pursuant to (i) execution of Share Purchase Agreement (SPA) amongst IT Trailblazers Resources Private Limited (hereinafter referred to as "Seller"), Spice Lounge LLP (hereinafter referred to as "Acquirer 1"), Mr. Mohan Babu Karjela (hereinafter referred to as "Acquirer 2") , Mr. Venugopal Naidu Kongarla Venkatesh (hereinafter referred to as "Acquirer 3") (hereinafter collectively referred to as "Acquirers") and Shalimar Agencies Limited (hereinafter referred to as "Target Company) for purchase of 18,67,738 (Eighteen Lakhs Sixty Seven Thousand Seven Hundred and Thirty Eight Only) Equity Shares by the Acquirers from the Seller dated 7th May, 2024 and (ii) issuance of 4,27,10,252** (Four Crores Twenty Seven Lakhs Ten Thousand Two Hundred and Fifty Two Only) Equity Share on Preferential Basis to M Kitchens Private Limited ("PAC 1"), Mr. Mohan Babu Karjela ("Acquirer 2"), Mr. Venugopal Naidu Kongarla Venkatesh ("Acquirer 3"), pursuant to and in accordance with Regulations 3(1) and 4 SEBI SAST Regulations.**

*Public Shareholders hold 11,33,262 Shares. However, 26% of the expanded capital (considering all the potential increases in the number of outstanding shares) is 1,81,25,188 which exceeds the existing public holding as on the date of Public announcement, hence restricted to 100% of total public holding i.e., 11,33,262.

** Total Preferential Issue is for 6,67,11,260 Equity Shares of SAGL.

This Post Offer Advertisement is being issued by Finshore Management Services Limited (hereinafter referred to as "**Manager to the Offer**"), on behalf of Spice Lounge LLP (Acquirer 1), Mohan Babu Karjela (Acquirer 2), Venugopal Naidu Kongarla Venkatesh (Acquirer 3) (hereinafter collectively referred to as "Acquirers"), M Kitchens Private Limited (PAC 1) and Ramesh Naidu Veluru (PAC 2) (hereinafter collectively referred to as "PACs"), in connection with the offer made by the Acquirers & PACs, in compliance with Regulation 18(12) of the Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 as amended ("**SEBI SAST Regulations**"). The Detailed Public Statement ("**DPS**") with respect to the aforementioned offer was made on 14th May, 2024 in Financial Express, English Daily (in all editions), Jansatta, Hindi Daily (in all editions), Mumbai Lakshadeep, Marathi Daily (in Mumbai edition), Prabhatha Velugu, Telugu Daily, (in Hyderabad edition) newspapers.

| | | | |
|---|---|---|---|
| 1 | Name of the Target Company | SHALIMAR AGENCIES LIMITED | |
| 2 | Name of the Acquirer and PACs | Spice Lounge LLP (Acquirer 1), Mohan Babu Karjela (Acquirer 2), Venugopal Naidu Kongarla Venkatesh (Acquirer 3), M Kitchens Private Limited (PAC 1) and Ramesh Naidu Veluru (PAC 2) | |
| 3 | Name of the Manager to the Offer | Finshore Management Services Limited | |
| 4 | Name of the Registrar to the Offer | Aarthi Consultants Private Limited | |
| 5 | **Offer Details:** | | |
| | a) Date of Opening of the Offer | 18th October, 2024, Friday | |
| | b) Date of Closure of the Offer | 31st October, 2024, Thursday | |
| 6 | Date of Payment of Consideration | 8th November, 2024, Friday | |
| 7 | **Details of Acquisition** | | |
| **Sl. No** | **Particulars** | **Proposed in the Offer Document (Letter of Offer)** | **Actuals** |
| 7.1 | Offer Price | Rs. 15 per Fully paid up equity share | Rs. 15 per Fully paid up equity share |
| 7.2 | Aggregate number of shares tendered | 11,33,262 | 1 |
| 7.3 | Aggregate number of shares accepted | 11,33,262 | 1 |
| 7.4 | Size of the Offer (Number of shares multiplied by offer price per share) | Rs. 1,69,98,930/- | Rs. 15/- |
| 7.5 | Shareholding of the Acquirers before Agreements/Public Announcement (No. & %) | NIL | NIL |
| 7.6 | Shares Acquired by way of Share Purchase Agreement (SPA) • Number • % of Fully Diluted Equity Share Capital | 18,67,738 (2.68 %) | 18,67,738 (2.68 %) |
| 7.7 | Shares Acquired by way of Preferential Allotment by Acquirers & PACs* • Number • % of Fully Diluted Equity Share Capital | 4,27,10,252 (61.27 %) | 4,27,10,252 (61.27 %) |
| 7.8 | Shares Acquired by way of Open Offer • Number • % of Fully Diluted Equity Share Capital | 11,33,262 (1.63 %) | 1 (0.00 %) |
| 7.9 | Shares acquired after Detailed Public Statement • Number of shares acquired • Price of the shares acquired • % of the shares acquired | NIL | NIL |
| 7.10 | Post offer shareholding of Acquirers & PACs • Number • % of Fully Diluted Equity Share Capital | 4,57,11,252# (65.57 %) | 4,45,77,991# (63.95 %) |
| 7.11 | Pre & Post offer shareholding of the Public • Number • % of Fully Diluted Equity Share Capital | Pre-Offer 11,33,262 (1.63 %); Post-Offer 2,40,01,008 (34.43 %) | Pre-Offer 11,33,262 (1.63 %); Post-Offer 2,51,34,269 (36.05 %) |

*Note: The Percentage of fully diluted Equity Share Capital has been calculated on the basis of Expanded share Capital/ Emerging fully diluted voting Equity share capital of the target company which constitutes existing Share capital of 30,01,000 equity shares and proposed Preferential issue of 6,67,11,260 Equity shares accumulating to 6,97,12,260 shares as on the date of Public Announcement.*

* *Target Company in its meeting dated August 9, 2024, made a preferential allotment of 6,67,11,260 (Six Crore Sixty Seven Lakhs Eleven Thousand Two Hundred and Sixty) equity shares at a price of Rs.15/- per equity share, wherein SAGL is purchasing 2,01,000 shares of Teksoft Systems, INC, 50,00,000 shares of Chicken Wild Wings Private Limited and 1,20,00,000 shares of Mirchi Wild Wings Private Limited in lieu of issuance of 6,67,11,260 Equity Shares by way of share swap to M Kitchens Private Limited ("PAC 1") (99,60,000 Equity Shares), Mr. Mohan Babu Karjela ("Acquirer 2") (2,67,22,715 Equity Shares), Mr. Venugopal Naidu Kongarla Venkatesh ("Acquirer 3") (60,27,537 Equity Shares), Siraj Holding LLC (1,20,00,504 Equity Shares) and BlueSky Capital Fund SPC (1,20,00,504 Equity Shares). The preferential issue made to Siraj Holding LLC and BlueSky Capital Fund SPC will be in the capacity of public shareholders of SAGL.*

\# *The "Proposed Post Offer Shareholding of the Acquirers & PACs" include 11,33,262 shares held by the existing public shareholders of the Target Company as on the date of Public Announcement, 4,27,10,252 shares allotted to the Acquirers & PACs in the preferential issue and 18,67,738 shares to be acquired through SPA after the completion of Open Offer.*

*The "Actual Post Offer Shareholding of the Acquirers & PACs" include 1 share tendered in the Open Offer, 4,27,10,252 shares allotted to the Acquirers & PACs in the preferential issue and 18,67,738 shares to be acquired through SPA after the completion of Open Offer.*

8. The Acquirers & PACs along with its Directors severally and jointly accept full responsibility for the information contained in this Post Offer Advertisement and also for the obligations under SEBI SAST Regulations.
9. A copy of this Post Offer Advertisement will be available on the websites of SEBI, BSE Limited and the registered office of the Target Company (Shalimar Agencies Limited).
10. The capitalized terms used but not defined in this advertisement shall have the meanings assigned to such terms in the Public Announcement and/or Detailed Public Statement and/or Letter of Offer.
11. This Post offer Advertisement is being issued in all the newspapers in which the DPS has appeared.

**Issued by Manager to the Offer on behalf of the Acquirers & PACs**

Finshore Management Services Limited,
Anandlok Block A, Room-207,
227, AJC Bose Road,
Kolkata-700020
Tel: 91-033 4603 2561
Website: www.finshoregroup.com
Investor Grievance email id: investors@finshoregroup.com
Contact Person: Mr. S Ramakrishna Iyengar
SEBI Registration No: INM000012185
Place: Kolkata
Date: 08th November, 2024